అభివృద్ధియే ప్రధాన లక్ష్యం

థీమ్ పార్కు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, తదితరులు

● ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

హయత్‌నగర్, మార్చి 22: నియోజకవర్గంలోని అన్ని కాలనీల్లో అభివృద్ధియే ప్రధాన లక్ష్యమని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బీఎన్‌రెడ్డినగర్ ఫేజ్-3లో రూ.కోటి 25 లక్షల వ్యయంతో హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న థీమ్ పార్కు పనులను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దాదాపు ఎకరం విస్తీర్ణంలో అద్భుతమైన థీమ్ పార్కు నిర్మాణం జరుగుతుందని, దాంట్లో అద్భుతమైన బుద్ధుడి విగ్రహం, యోగా చేసుకోవడానికి స్థలం, ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ ప్లే పార్కు, వాకింగ్ ట్రాక్, మూత్రశాలలు, అద్భుతమైన గార్డెన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని వివరించారు. ఇప్పటికీ 90శాతం పనులు పూర్తయ్యాయని, త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, అనంతుల రాజిరెడ్డి, రవి ముదిరాజ్, రాఘవేంద్రరావు, పోగుల రాంబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిత్రంలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

విద్యార్థులను ఆదుకోవడం అభినందనీయం

చర్లపల్లి, మార్చి 22 : పేద విద్యార్థులను ఆర్థికంగా ఆదుకునేందుకు శాస్త్రీయ విద్యాట్రస్ట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని ఏఎస్‌రావునగర్ సీనియర్ సిటిజన్స్ సంక్షేమ భవనం ఆవరణలో ఏఎస్‌రావునగర్ డాక్టర్ హోమిజే బాబా, డాక్టర్ విక్రమ్ సారాబాయి సైంటిఫిక్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రారంభోత్సవ కార్యమానికి అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులను ఆదుకునేందుకు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి విద్యా ప్రయోజనాలు, నిధులు సమకూర్చడం హర్షణీయమని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, ట్రస్ట్ ప్రతినిధులు సిద్ధార్థ్, సోమరాజు, గణేశ్‌రావు, నాగేశ్వర్‌రావులతో పాటు సీనియర్ సిటిజన్స్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎదుటివారికి సాయం చేయడంలోనే ఆనందం

ఆర్కేపురం, మార్చి 22: ఎదుటివారికి సాయం చేయడంలోనే ఆనందం ఉంటుందని సామాజిక సేవా వేత్త చిలుక మధురాఉపేందర్‌రెడ్డి తెలిపారు. ఆర్కేపురం రోడ్డు నం.4లో పి.శ్యామల దేవి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్ కేవై స్పెషల్ స్కూల్ (మానసిక బుద్ధి మాంద్యం గల విద్యార్థిని, విద్యార్థుల స్కూల్)కు చిలుక మధురాఉపేందర్‌రెడ్డి దంపతులు రూ.25వేల చెక్కును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సమాజ సేవలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. మానసిక బుద్ధి మాంద్యం విద్యార్థులకు సహాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నానవాల జ్ఞానేశ్వర్‌యాదవ్, పెద్దపూర సైదులు, పాండు వంగాల శ్రీకాంత్‌రెడ్డి, విజయ్, జహంగీర్, విప్లవ్, జగదీశ్, శివ, మాధవిరెడ్డి, నిర్మల, వనజ, సోనీ, మేఘమాల తదితరులు ఉన్నారు.


రూ.25వేల చెక్కును విరాళంగా అందజేస్తున్న చిలుక మధురాఉపేందర్‌రెడ్డి

నేదునూరు గ్రామ మత్స్యకారుల సంఘం అధ్యక్షుడిగా లక్ష్మణ్ ముదిరాజ్

కందుకూరు, మార్చి 22 : నేదునూరు గ్రామ నూతన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా పొలెమోని లక్ష్మణ్ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మత్స్యకారుల ఎన్నికల అధికారి వెంకటేశ్ తెలిపారు. అధ్యక్షుడితో పాటు డైరెక్టర్లను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఉపాధ్యక్షుడిగా పిట్టల రాములు ముదిరాజ్, కార్యదర్శిగా పొలెమోని పాండు ముదిరాజ్, డైరెక్టర్లుగా పొలెమోని శ్రీశైలం ముదిరాజ్, యాదయ్య ముదిరాజ్, పొలెమోని యాదయ్య ముదిరాజ్, పొలెమోని నరహరి ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, నల్లి జగన్ ముదిరాజ్, నీటరి వెంకటేశ్ ముదిరాజ్ ఎంపికయ్యారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

కందుకూరు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

కాసాని గెలుపునకు కృషి చేయాలి

● ఈనెల24న జిల్లెల్లగూడలో విస్తృత స్థాయి సమావేశం

కందుకూరు, మార్చి 22: చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ విజయం కోసం కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం ఉపాధ్యక్షుడు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ఈనెల 24 (ఆదివారం) జిల్లెల్లగూడలోని యాదిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామం నుంచి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల కండ్లు తెరిపించాలని కోరారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాల వైఖరిని ఎండగట్టాలని కోరారు. చేవెళ్ల గడ్డపై మూడోసారి గులాబీ జెండాను ఎగురవేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాములు, మాజీ సర్పంచ్ తాండ్ర దేవేందర్, పర్వతాల్ యాదవ్, మాజీ డైరెక్టర్ సామ ప్రకాశ్‌రెడ్డి, డైరెక్టర్ పొట్టి ఆనంద్, సురుసాని శేఖర్‌రెడ్డి, నియోజకవర్గం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, గొర్రెంకల రామకృష్ణ ముదిరాజ్, బర్కం వెంకటేశ్, దేశం కృష్ణారెడ్డి, సురుసాని సుదర్శన్‌రెడ్డి, గుయ్యని సామయ్య, తల్లొజు లక్ష్మణాచారి, ఎగ్గిడి గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిపై ప్రమాదాల స్థలాలను పరిశీలిస్తున్న పోలీసులు, ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు

కందుకూరు, మార్చి 22 : రోడ్డు ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు రోడ్డు సెఫ్టీ ఇన్‌స్పెక్టర్ కీసర నాగరాజు, ఎన్‌హెచ్‌ఏఐ సైట్ ఇంజినీర్ హర్షిణి తెలిపారు. శుక్రవారం హైదరాబద్-శ్రీశైలం జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాల నివారణలో భాగంగా పోలీసులతో పాటు ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కందుకూరు క్రాస్ రోడ్డు, హైటెక్ దాబా, కొత్తగూడ, నేదునూరు, దెబ్బడగూడ క్రాస్‌రోడ్డులో ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించామని తెలిపారు. ప్రమాదాలు జరుగకుండా జాగ్రతలను తీసుకుంటున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కందుకూరు పోలీపస స్టేషన్ సీఐ మక్బూల్ జానీ, ఇంజినీర్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

ఎల్బీ నగర్ డివిజన్ ఎస్ఎఫ్ఐ నూతన కార్యవర్గం

ఎల్బీనగర్, మార్చి 22: ఎల్బీనగర్ డివిజన్ ఎస్ఎఫ్ఐ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రంగారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి బి.శంకర్ ఆధ్వర్యంలో దిల్‌సుఖ్‌నగర్ ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా అరుణ్, కార్యదర్శిగా స్టాలిన్, ఉపాధ్యక్షులుగా వేణు, జ్యోతి, బాసు, సుమంత్, రమేశ్, సహాయ కార్యదర్శులుగా శివ, నవీన్, శ్రీకాంత్ తదితరులు ఎన్నికయ్యారు.

తాగునీటిపై మహిళలకు అవగాహన

సైదాబాద్, మార్చి 22 : ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సాయినగర్ బస్తీలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం అంతర్జాతీయ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మహిళలకు, చిన్నారులకు తాగునీటి పొదుపు, ప్రాధాన్యత, కుటుంబానికి నీటి యొక్క విలువ, అవసరాల గురించి అంగన్‌వాడీ టీచర్ సుంచు పద్మినీ అవగాహన కల్పించారు.

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి.. కృతజ్ఞతలు తెలుపుతున్న రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, పక్కన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటును హర్షిస్తూ.. సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

మలక్‌పేట, మార్చి 22: ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటును హర్షిస్తూ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి.. శాలువాతో సత్కరించారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే నిర్ణయం తీసుకొని ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినందుకు రాష్ట్రంలోని యావత్ ఆర్యవైశ్యులు రుణపడి ఉంటారని అన్నారు. అదేవిధంగా నామినేటెడ్ పోస్టుల్లో కూడా ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, తెలంగాణ ఏఐసీసీ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, పీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ మధుయాష్కీ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం కమిటీ మాజీ చైర్మన్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, అఖిల భారత గౌడ సంఘం అధ్యక్షుడు కూరెళ్ల వేములయ్య గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కోటగిరి శ్రీనివాస్ గౌడ్, కర్మన్‌ఘాట్ ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ చేగోని అశోక్ గౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి, జైశంకర్ గౌడ్. – ఎల్బీనగర్, మార్చి 22

హైదరాబాద్ ఐకాన్ అవార్డ్స్

ఆర్కేపురం, మార్చి 22 : హైటెక్స్ హెచ్ ఐసీయూ నొవాటెల్ హోటెల్‌లో రేడియో సిటీ నిర్వహించిన హైదరాబాద్ ఐకాన్ అవార్డ్స్ కార్యక్రమంలో బెస్ట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కేటగిరిలో కొత్తపేటలోని ఓజోన్ హాస్పిటల్ అవార్డును గెలుచుకుంది. ఈ అవార్డును నగర డిప్యూటీ మేయర్ శ్రీలతరెడ్డి చేతుల మీదుగా ఓజోన్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ కుమారి దీప్తి సాయి ప్రసాద్ అవార్డును తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓజోన్ హాస్పిటల్ చైర్మన్, బీవీ.సత్యసాయిప్రసాద్, చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ డా.సీహెచ్.శ్రీనివాస్‌రావు, డైరెక్టర్ వై.మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.

హనుమాన్ ఆలయంలో పట్నం ప్రత్యేక పూజలు

చంపాపేట, మార్చి 22: కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, వికారాబాద్ జడ్పీచైర్‌పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డి దంపతులు శుక్రవారం కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పాలకమండలి సభ్యులు, అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, చంపాపేట మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు దాచర్లపల్లి శ్రీపాల్‌రెడ్డి, నాయకులు నోముల రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు ఆత్మహత్య

● భార్య విడాకులు ఇవ్వడంలేదని వృద్ధుడు ● పరీక్షల భయంతో విద్యార్థి

మలక్‌పేట, మార్చి 22: మలక్‌పేట పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో ఓ వృద్ధుడు, విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎస్ఐ బి.జయంత్ కథనం ప్రకారం.. మూసారాంబాగ్ ఎస్‌బీఐ కాలనీ వేంకటేశ్వరస్వామి దేవాలయం సమీపంలోని మారుతీ రాఘవ అపార్టమెంట్‌లో నివసించే దుండిగల్ల రాజేంద్రప్రసాద్ (62) రిటైర్డ్ లైన్ ఇన్‌స్పెక్టర్. అతడికి భార్య ప్రణీత, నలుగురు కూతుళ్లు ఉన్నారు. ఇద్దరు కూతుళ్లు అమెరికాలో స్థిరపడగా, ఒక కూతురు బెంగళూర్‌లో ఉంటున్నది. మరో కూతురు సుప్రియ, భార్యతో కలిసి ఉంటున్న రాజేంద్రప్రసాద్ రెండో పెళ్లి చేసుకునేందుకు భార్యను విడాకులివ్వాలని కొంతకాలంగా వేధిస్తూ పలుమార్లు ఆత్మహత్యకు యత్నించాడు. గురువారం రాత్రి భార్యతో గొడవపడ్డ అతడు, విడాకులివ్వకుంటే తాను ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. ఇలా పలుమార్లు బెదిరించటంతో తేలిగ్గా తీసుకున్న భార్య ప్రణీత, మనవరాలికి ఇడ్లీ తినిపించేందుకు బ్యాంక్ కాలనీకి వెళ్లి.. తిరిగి వచ్చేలోపు ఉరేసుకున్నాడు. దీంతో ఆమె పోలీసులకు సమాచారం అందించగా.. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చూరీకి తరలించారు.

మరో సంఘటనలో..

బ్యాక్‌లాగ్‌ల భయంతో ఆందోళనకు గురైన ఓ విద్యార్థి అర్ధరాత్రి కిటికీకి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన ఎస్‌బీఐ కాలనీలో జరిగింది. ఎస్‌బీఐ కాలనీ మారుతీ రాఘవ అపార్ట్‌మెంట్ ఎదురింటిలో నివసించే వ్యాపారి ఆగీరు వెంకటరమణకు ముగ్గురు కుమారులు. ఇద్దరు కుమారులు అమెరికాలో స్థిరపడగా, చిన్న కుమారుడు ఆగీరు చాణక్య (22) పదో తరగతి, ఇంటర్‌లో ఫేలై, ప్రస్తుతం డిప్లోమా చేస్తున్నాడు. అయితే, బ్యాక్‌లాగ్‌లు ఉండటంతో కొన్ని రోజులుగా పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. గురువారం పగలంతా దుకాణంలో ఉండి.. రాత్రి ఇంటికి వచ్చిన చాణక్య, తాను ఎంత చదివినా లాభం లేదంటూ తల్లికి చెప్పి బాధను పంచుకున్నాడు. ఆ తర్వాత భోజనం చేసి గదిలోకి వెళ్లి నిద్రకు ఉపక్రమించాడు. బ్యాక్‌లాగ్‌లు ఎలా క్లియర్ అవుతాయోనన్న భయంతో అతడు అర్ధరాత్రి లుంగీతో కిటికీకి ఉరి వేసుకున్నాడు. శుక్రవారం ఉదయం చూసి, పోలీసులకు సమాచారమిచ్చారు. ఎస్ఐ బి.జయంత్ కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చూరీకి తరలించారు.

పౌష్టికాహారంపై విద్యార్థులకు అవగాహన

అమ్మదేవి ఫౌండేషన్‌లో విద్యార్థులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ జీపీ.ప్రసాద్ తదితరులు

సైదాబాద్, మార్చి 22: కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలోని ఆయుర్వేద విజ్ఞాన పరిశోధన సంస్థ (గడ్డిఅన్నారం) ఆధ్వర్యంలో శుక్రవారం ఆంధ్రబ్యాంక్ కాలనీలోని అమ్మదేవి ఫౌండేషన్‌లో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ ఇన్‌చార్జి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జీపీ.ప్రసాద్, డాక్టర్ సంతోష్ మానే హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు రుతువులు, ప్రాంతాలకు అనుగుణంగా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. మిల్లెట్స్‌తో తయారుచేసిన పదార్థాలను తీసుకోవటం ద్వారా సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మదేవి ఫౌండేషన్ నిర్వహకురాలు నీలిమ, శ్రీనివాస్‌రావు, అచ్యుతరామయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు

మాదన్నపేట, మార్చి 22: హైదరాబాద్ పార్లమెంటరీ మహిళా మోర్చా కన్వీనర్‌గా మాదన్నపేటకు చెందిన దశరథలక్ష్మి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె కార్పొరేటర్ సహదేవ్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలుపారు.

టీఎంఆర్ఎస్ స్కూల్‌లో ఇఫ్తార్ విందులో విద్యార్థులు

టీఎంఆర్ఎస్‌లో ఇఫ్తార్ విందు

చాదర్‌ఘాట్, మార్చి 23: టీఎంఆర్ఎస్ సైదాబాద్ బాలుర-1 రెసిడెన్షియల్ స్కూల్‌లో విద్యార్థులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కె.విద్యాసాగర్, వార్డెన్ హకీముద్దీన్, సిబ్బంది గౌసుద్దీన్ తదితరులు ఉన్నారు.

బాగ్-ఏ-జహారాలో ఇఫ్తార్ విందు

ఇఫ్తార్ పార్టీలో ఎమ్మెల్యే అహ్మద్ బలాల, కార్పొరేటర్ ఎం.ఏ.సలాం షాహీద్

చాదర్‌ఘాట్, మార్చి 22: ఛావునీ డివిజన్‌లోని 82 బస్ స్టాప్ బాగ్-ఏ-జహారా వద్ద డివిజన్ కార్పొరేటర్ ఎం.ఏ.సలాం షాహీద్ ఇచ్చిన ఇఫ్తార్ విందులో మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అహ్మద్ బలాల, కార్పొరేటర్ ఎం.ఏ.సలాం షాహీద్‌లు ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలను చేశారు.

ఛావునీలో దావత్-ఏ-సహారీ..

ఛావునీ డివిజన్‌లోని చంచల్‌గూడ హవాయీ జహాజ్ బంగ్లా లేన్‌లో ఎంఐఎం నాయకుడు జీషాన్ ఇచ్చిన దావత్-ఏ-సహారీలో ఎమ్మెల్యే అహ్మద్ బలాల, కార్పొరేటర్ ఎం.ఏ.సలాం షాహీద్, పాల్గొన్నారు.

పశుపోషణతోనే సుస్థిరత సాధ్యం

● దేశంలో అగ్రభాగం తెలంగాణదే: పీవీఎన్ఆర్ టీవీయూ వీసీ అదర్‌సిన్హా

వ్యవసాయ యూనివర్సిటీ, మార్చి 22: పశుపోషణ, ఉత్పాదకతలో భారత్ అగ్రస్థానంలో ఉండబోతుందని పీవీ నర్సింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టరర్ అదర్‌సిన్హా అభిప్రాయపడ్డారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ విస్తరణ విద్యాసంస్థ(ఈఈఐ) ఆడిటోరియంలో రాష్ట్రస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. (పీవీఎన్ఆర్ టీవీయూ), భారత జాతీయ ఉత్పాదక మండలి (ఎన్‌పీసీ)ఆధ్వర్యంలో సమగ్ర ఆర్థిక అభివృద్ధి అనే అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుస్థిర పశు ఉత్పాదకత పెంపొందిచడానిక సమీకృత వ్యవసాయ విధానాలను అవలంభించాలని అన్నారు. సారవంతమైన నేల, పశువుల సంక్షేమం, అభివృద్ధికి తోడ్పడనుందన్నారు. ఐసీఆర్వో న్యూఢిల్లీ మాజీ డైరెక్టర్ డాక్టర్ రాజీవ్‌రంజన్ మాట్లాడుతూ.. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పశు పోషణ పరిశోధనలు విస్తృత పర్చాలని, ప్రతివిద్యార్థి పారిశ్రామికవేత్తగా మారడానికి కృషిచేయాలని తెలిపారు. జాతీయ ఉత్పాదక మండలి డైరెక్టర్ డాక్టర్ హేమంతకుమార్‌రావు, తిరుపతి పశువైద్య వర్సిటీ డాక్టర్ వెంకట శేషయ్య, ప్రసాద్, రఘునందన్, రిజిస్ట్రార్ జ్ఞానప్రకాశ్, సత్యనారాయన పాల్గొన్నారు.

నాచారం మున్నురుకాపు సంఘం కార్యవర్గం

ఉప్పల్, మార్చి 22 : నాచారం మున్నూరుకాపు సంఘం సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. సంఘం సలహాదారులు మీసాల చంద్రయ్య, జల్లి భూపాల్, శ్రీహరి, తోట ముత్యాలు, కుల సభ్యుల ఆధ్వర్యంలో సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాదం వెంకటేశ్, ఉపాధ్యక్షులుగా కొలగాని నర్సింహ, ననువాల శ్రీనివాస్, రాజిరెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వరావు, ప్రధాన కార్యదర్శి ఆలూరి మహేందర్, కార్యదర్శులు, సభ్యులను ఎన్నుకున్నారు.